**PM KUSUM A Tariffs తగ్గింపు గురుంచి**

**cgmir** < cgmir@tgnpdcl.com >

**guduru raju** < raju.guduru48@gmail.com >
Tue, 30 Jun 2026 9:51:20 AM +0530

To "cgmir"<cgmir@tgnpdcl.com>

సార్ నేను గూడూరు రాజేశ్వర్ PPA NO 257 పిప్రి గ్రామం ఇచ్చోడ సబ్ స్టేషన్

Dear Sir,
విషయం: PM-KUSUM పథకం కింద యూనిట్ టారిఫ్‌ను 3.13 నుండి 2.98కు తగ్గించే ప్రతిపాదనపై అభ్యంతరాలు

మహోదయులకు,

తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (TGERC) విడుదల చేసిన ప్రజా నోటీసు ప్రకారం,

GST తగ్గింపును కారణంగా చూపుతూ యూనిట్ టారిఫ్‌ను 3.13 నుండి 2.98కు తగ్గించే ప్రతిపాదనపై మా అభ్యంతరాలను వినయపూర్వకంగా తెలియజేస్తున్నాము.

మా మధ్య కుదిరిన Power Purchase Agreement (PPA) లో యూనిట్ ధర 3.13గా స్పష్టంగా పేర్కొనబడింది. ఒకసారి PPA అమలులోకి వచ్చిన తర్వాత, ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలు మరియు మార్గదర్శకాలకు విరుద్ధంగా యూనిట్ ధరను 2.98కు ఏకపక్షంగా తగ్గించడం అన్యాయమే కాక చట్టబద్ధం కూడా కాదు.

కొన్ని సౌర పరికరాలపై GST 5%కు తగ్గిన విషయం నిజమే. అయితే అదే సమయంలో సౌర పరికరాలు, ఇతర ముడి పదార్థాలు, రవాణా వ్యయాలు, కార్మికుల వేతనాలు, ఫైనాన్స్ వ్యయాలు మరియు ఇతర నిర్మాణ ఖర్చులు గణనీయంగా పెరిగాయి. కాబట్టి GST తగ్గింపు వల్ల ప్రాజెక్టు వ్యయం తగ్గలేదు; వాస్తవానికి మొత్తం వ్యయం పెరిగింది.

1) కాపర్ kg ధర 2021 లో సుమారుగా 360 ఆది నేడు kg ధర 1300 రూపాయలు ఉంది.

2) అల్యూమినియం kg ధర 2021 లో 170 రూపాయలు ఆది నేడు సుమారుగా 450 రూపాయలు ఉంది.

3) ట్రాన్స్మిషన్ లైన్ బే ఎక్స్టెన్షన్ తో కలిపి ఒక కిలోమీటర్ కు 2021 లో 500000 రూపాయలు ఉంది.ఆది నేడు 1000000 రూపాయల కు పెరిగింది.

4) స్టీల్ సోలార్ నిర్మాణం కొరకు టన్ను ధర 2021 లో 70000 రూపాయలు ఉంది కానీ ప్రస్తుత సంవత్సరంలో ధర 140000 రూపాయలు ఉంది.

5) సోలార్ ప్యానెల్ లో ఉపయోగించిన వెండి ధర 2021 సంవత్సరంలో 60000 రూపాయలు ఉంది కానీ ప్రస్తుత సంవత్సరంలో సుమారుగా 245000 రూపాయలు ఉంది.

6) సోలార్ ప్లాంట్ నిర్మాణం మొత్తం అమెరికా డాలర్ల మీద నిర్మాణ వ్యయం ఆధారపడి ఉంటుంది. డాలర్ విలువ 2021 లో రూపాయి మారకం తో పోలిస్తే 74 రూపాయలు కానీ ప్రస్తుత సంవత్సరంలో సుమారుగా 94 రూపాయలు ఉంది.

ఇంకను మన తెలంగాణ ప్రభుత్వం " ప్రజా పాలన వరోస్సవలో భాగంగా యూనిట్ ధర 3.13 గా ప్రచారం చేసినది.

PPAలో పేర్కొన్న 3.13 యూనిట్ ధరను ఆధారంగా చేసుకొని లబ్ధిదారులు పెట్టుబడులు పెట్టి, బ్యాంకు రుణాలు తీసుకొని ప్రాజెక్టులను ఏర్పాటు చేశారు. ఇప్పుడు టారిఫ్‌ను తగ్గించడం వల్ల ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యత తీవ్రంగా దెబ్బతిని, లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుంది.

కాబట్టి, కొత్త ప్రాజెక్ట్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని, యూనిట్‌కు 3.13 చొప్పున ఉన్న టారిఫ్‌ను 3.25చొపున్న పెంచాలని వినమ్రంగా అభ్యర్థిస్తున్నాము.

భవదీయులు,

పేరు: గూడూరు రాజేశ్వర్

PPA హోల్డర్ నెం.: 257

తేదీ: 28/06/2026